క్లుప్తంగా

విద్యా ప్రమాణాలు మెరుగవ్వాలి: విఠల్



విద్యార్థులతో మాట్లాడుతున్న విఠల్

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి, న్యాస్ (జాతీయ సాధన సర్వే)లో జిల్లాలోనే చిలప్‌చెడ్ మండలాన్ని ఉన్నత స్థాయిలో నిలపాలని నోడల్ అధికారి విఠల్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని చిట్కుల్ ఉన్నత పాఠశాలను సందర్శించి, ఉపాధ్యాయ సిబ్బందితో చర్చించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజిపేటలో ఫీవర్ సర్వే



రాజిపేటలో ఫీవర్‌సర్వే చేస్తున్న వైద్యసిబ్బంది

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాజిపేటలో వైద్యసిబ్బంది గురువారం ఫీవర్ సర్వే నిర్వహించారు. ఏఎన్ఎం లక్ష్మి, ఆశవర్కర్లు ఇంటింటికీ తిరిగి జ్వరం, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్న వారి వివరాలు సేకరించారు. కాగా పలువురికి జలుబు, కీళ్లనొప్పులు ఉన్నట్లు చెప్పారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

క్రీడాకారులకు టీషర్టులు, షూ అందజేత



టీషర్టులు అందిస్తున్న మోహన్‌నాయక్

రామాయంపేట(మెదక్): సంఘ సేవకుడు, డాక్టర్ మోహన్‌నాయక్ గురువారం హాస్టళ్లలో చదువుతున్న క్రీడాకారులకు టీషర్టులు, షూ, లోగోలు అందజేశారు. కార్యక్రమంలో యువజ్యోతి ఫుట్‌బాల్ అకాడమీ కోఆర్డినేటర్ సత్యనారాయణ, ఇతర ప్రతినిధులు శ్రీనివాస్, సొమ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడమే కాంగ్రెస్ లక్ష్యం

అల్లాదుర్గం(మెదక్): పేదలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శేషారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో పలువురు లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి, బల్‌రాం, మహేశ్, సదానందం, చంద్రశేఖర్, విఠల్, బాలకిషన్, ప్రభు, భాస్కర్, బాల్‌రాజ్, సాయిబాబా, బేతయ్య, నర్సారెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి



మొక్కలు నాటుతున్న డీఆర్‌డీఓ పీడీ శ్రీనివాస్

మనోహరాబాద్(తూప్రాన్): పర్యావరణాన్ని ప్రతీ ఒక్కరు కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రవంతి పేర్కొన్నారు. మండలంలోని గౌతోజిగూడలో ప్రైవేట్ పరిశ్రమతో పాటు మైరాడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ.. అందరూ మొక్కలను నాటి, పెంచితేనే వాతావరణ సమతుల్యత నెలకొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు నాయుడు, రాజు, రేణుకుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

హవేళిఘణాపూర్(మెదక్): ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి, సంరక్షించాలని డీఆర్‌డీఓ పీడీ శ్రీనివాస్ అన్నారు. మెదక్ మండలంలోని మంభోజిపల్లి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఏపీవో వేణుగోపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నగేశ్, ప్రశాంత్, శ్యామ్ ఉన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌లో బైక్ దగ్ధం

రామాయంపేట(మెదక్): మండలంలోని కాట్రియాల గ్రామ శివారులో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా పనిచేస్తున్న మల్లేశం బైక్‌ను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. డ్యూటీలో ఉన్న మల్లేశం నిద్రించగా, అర్ధరాత్రి అగంతకుడు బైక్‌ను దగ్ధం చేసి పారిపోయాడు. బైక్ కాలుతున్న చప్పుడుతో మేల్కొన్న అతను కిటికీలో నుంచి చూడగా, అప్పటికే అది పూర్తిగా కాలిపోయింది. ఫిర్యాదుతో ఎస్ఐ బాల్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



శివ్వంపేటలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కౌడిపల్లి రోడ్డుపై బైఠాయించిన బీఆర్ఎస్ నాయకులు

బేషరతుగా రుణమాఫీ చేయాలి

బేషరతుగా అందరికీ రుణమాఫీ చేయాలని గురువారం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ. 2లక్షలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి తులం బంగారం అమలు చేయాలని అన్నారు.



వెల్దుర్తిలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చిలప్‌చెడ్ ప్రధాన రహదారిపై..



పెద్దశంకరంపేటలో..



టేక్మాల్‌లో..

రైతుల దరఖాస్తుల స్వీకరణ



రేగోడ్(మెదక్): రైతులతో మాట్లాడుతున్న ఏఓ జావిద్



పెద్దశంకరంపేట(మెదక్): దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏఈఓలు

కౌడిపల్లి(నర్సాపూర్): రుణమాఫీ కాని రైతులు వ్యవసాయ కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు చేస్తున్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు వ్యవసాయ కార్యాలయంలో ఏఈఓ, బీటీఎంకు రూ. 2లక్షలు వరకు రుణమాఫీ రాలేదని దరఖాస్తు చేశారు.

ఆందోళన చెందొద్దు

రేగోడ్(మెదక్): రైతు రుణమాఫీ విషయంలో ఆందోళన చెందొద్దని ఏఓ జావిద్ అన్నారు. గురువారం మండల కేంద్రం రేగోడ్‌లోని రైతువేదికలో రైతుల నుంచి రుణమాఫీ దరఖాస్తులను స్వీకరించారు. బ్యాంకు ఖాతాలు సరిగా లేనివి, ఆధార్ నంబర్లలో తప్పులున్నవి, పాస్ బుక్ నంబర్లు లేనివి తదితర కారణాలతో కొంతమంది రైతుల రుణ ఖాతాల్లో నిధులు జమకాలేదన్నారు. ఈ రైతులకు చెందిన విజ్ఞప్తులను, ఫిర్యాదులను స్వీకరించడానికి మండల వ్యవసాయ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి రైతుల నుంచి విజ్ఞప్తులను, ఫిర్యాదులను తీసుకుంటామని అన్నారు.



కౌడిపల్లిలో దరఖాస్తు చేస్తున్న రైతులు

రుణమాఫీ దరఖాస్తుల స్వీకరణ

పెద్దశంకరంపేట(మెదక్): రైతురుణమాఫీ పథకంలో అర్హులై ఉండి రుణమాఫీ కాని వారి నుంచి వ్యవసాయ అధికారులు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. వ్యవసాయ కార్యాలయంలో ఆయా గ్రామాల రైతుల నుంచి ఏఈఓలు మమత, వినిత్, అఖిల్, హుస్సేన్‌లు దరఖాస్తులను స్వీకరించారు. త్వరలో ఆయా గ్రామాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే చేపట్టి రుణమాఫీ వర్తింపచేసేలా చర్యలు తీసుకుంటామని ఏఈఓలు తెలిపారు.

దాడికి పాల్పడిన యువకులపై కేసు

శివ్వంపేట(నర్సాపూర్): ఆర్టీసీ డ్రైవర్‌పై దాడికి పాల్పడిన యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహిపాల్‌రెడ్డి అన్నారు. నర్సాపూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు గురువారం మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి వస్తుండగా.. అదే గ్రామానికి చెందిన యువకులు కమ్మరి మహేశ్, పిల్లి రాములు బైక్‌పై వస్తుండగా.. వెనకాల నుంచి బస్సు సైడ్ ఇవ్వలేదనే నెపంతో డ్రైవర్‌తో గొడవ పడి దాడి చేశారు. దీంతో డ్రైవర్ బస్సుని అక్కడే నిలిపేయడంతో సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. డ్రైవర్ ఫిర్యాదుతో ఇద్దరిపై కేసు నమోదు చేశారు.

'పేట'లో ప్రశాంతంగా బంద్

పాపన్నపేట(మెదక్): బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా పాపన్నపేటలో నిర్వహించిన బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా హిందూ ఐక్య సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునివ్వగా వ్యాపారవాణిజ్య సంస్థలు, విద్యా సంస్థలను స్వచ్ఛందంగా మూసి వేసి బంద్ పాటించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు జరగడం సమంజసం కాదని అన్ని పార్టీలు దాడులను ఖండించాల్సిన అవసరం ఉందని బీజేపీ, భజరంగ్‌దల్ నాయకులు ప్రవీణ్, కృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో హిందూ ఐక్య సంఘాల నాయకులు చరణ్, భాను, దుర్గాప్రసాద్, శ్రీకాంత్, శ్రీను, జగదీష్ ఉన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

ఎంపీడీఓ శ్రీనివాస్

కౌడిపల్లి(నర్సాపూర్): అందరూ అమ్మపేరు మీద ఒక మొక్కలు నాటి, రక్షించుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం కౌడిపల్లిలో 765డీ జాతీయ రహదారి పక్కన నాటుదాం ఒక చెట్టు – అమ్మ పేరుమీద అంటూ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు అమ్మపేరు మీద మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. ఈరోజు నాటిన మొక్కలు భవిష్యత్తులో సమాజానికి ఎంతో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ కలీముల్ల, ఏపీఓ పుణ్యదాస్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, టీఏ జ్యోతి, ఎల్లం పాల్గొన్నారు.

మొక్కను నాటి చెట్లను రక్షించాలి

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో ఎంపీడీఓ రాజిరెడ్డి మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు మొక్కను నాటి చెట్లను రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాస్, కార్యదర్శి నర్సింలు, ఫీల్డ్ అసిస్టెంట్ తిర్మల్, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్‌లో వన మహోత్సవం

చిలప్‌చెడ్(నర్సాపూర్): అమ్మ పేరుమీద మొక్క నాటి, వాటిని బాధ్యతగా సంరక్షించాలని ఏపీఓ శ్యామ్ అన్నారు. మండల కేంద్రం చిలప్‌చెడ్‌లో వన మహోత్సవంలో భాగంగా నాటుదాం ఒక మొక్క – అమ్మ పేరు మీద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు అమ్మ పేరు మీద మొక్క నాటి, బాధ్యతగా సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శరత్‌కుమార్, కార్యదర్శి కృష్ణ, టీఏ హన్మండ్లు, ఫీల్డ్ అసిస్టెంట్ రమేశ్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, గోపాల్‌రావు, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



చిలప్‌చెడ్‌లో మొక్క నాటుతున్న ఏపీఓ శ్యామ్



కౌడిపల్లిలో మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ శ్రీనివాస్



నిజాంపేట కార్యక్రమంలో ఎంపీడీఓ రాజిరెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): ప్రతీ ఒక్కరూ అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని ఇన్‌చార్జి ఏపీఓ నవాజుద్దీన్ అన్నారు. గురువారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా రైతులు, గ్రామ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకట్‌రాములు, టీఏలు మోహన్, స్వాతి, వినోద, స్వప్న, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయం ఎదుట ఎంపీడీఓ దామోదర్ మొక్కలను నాటారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ చంద్రశేఖర్, ఏపీఓ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ అంగన్‌వాడీ కేంద్రంలో చోరీ

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని టిక్యదేవమ్మగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో చోరీ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అంగన్‌వాడీ భవనంలో గ్రామ పంచాయతీ కొనసాగుతుంది. ఈ నెల 20న అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి కేంద్రంలోని 50 కిలోల బియ్యం, సరుకులు చోరీ చేశారు. దీంతో టీచర్ సంతోష పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

◆ అంతరిక్ష సాంకేతికతపై అవగాహన



వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం మాసాయిపేటలోని ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ అంతరిక్ష దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రయాన్-3 నమూనాల ప్రదర్శన, సాంకేతికతపై అవగాహన కల్పించారు.

◆ సన్మానం

వెల్దుర్తి(తూప్రాన్): ఇటీవల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజును గురువారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మహేశ్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, నర్సింహారెడ్డి, కృష్ణ తదితరులు ఉన్నారు.

◆ వృక్ష బంధన్ వేడుకలు

తూప్రాన్: జీఎమ్మార్ ఆధ్వర్యంలో పట్టణంలోని టోల్‌ప్లాజా వద్ద వృక్ష బంధన్ వేడుకలు నిర్వహించారు. మొక్కలు నాటి, వాటికి రాఖీలు కట్టారు. కార్యక్రమంలో జీఎమ్మార్ పోచంపల్లి హైవేస్ మేనేజర్ వెంకటరమణ, చిరంజీవి, వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, లక్ష్మణరావు, సతీష్ కుమార్, పట్నాయక్, చంద్రశేఖర్, హర్ష పచౌరీ, చరణ్ కుమార్, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

◆ కుట్టు మిషన్‌ల పంపిణీ

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల మహిళలకు గురువారం కుట్టు మిషన్‌లను పలు పరిశ్రమల నిర్వాహకులు అందించారు. ఈ సందర్భంగా పరిశ్రమల ప్రతినిధులు మాట్లాడుతూ.. దండుపల్లి, మనోహరాబాద్, జీడిపల్లి గ్రామాల్లోని మహిళలకు కుట్టుమిషన్‌లను అందించామని తెలిపారు. మల్లేశ్, ప్రతినిధులు శేఖర్, సతీష్, శ్యామ్, వేణుగోపాల్‌రెడ్డి ఉన్నారు.

◆ వందశాతం రుణాలు రికవరీ చేయాలి

కౌడిపల్లి(నర్సాపూర్): డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాలు వందశాతం రికవరీ చేయాలని డీపీఎం ప్రకాష్ అన్నారు. కౌడిపల్లి ఐకేపీ కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు మమత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రుణాలు వందశాతం రికవరీ చేయాలన్నారు. ఏపీఎం సంగమేశ్వర్, సీసీలు. మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

◆ నిత్యావసర సరుకుల పంపిణీ

శివ్వంపేట(నర్సాపూర్): బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నారు. మండల కేంద్రం శివ్వంపేటకు చెందిన కిచ్చనోళ వినయ్ అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి నిత్యావసర సరుకులు, రూ.10 వేల నగదు అందజేశారు.

కంటి చూపుపై జాగ్రత్తగా ఉండాలి

ఆప్తాలమిక్ ఆఫీసర్ మోహన్

కౌడిపల్లి(నర్సాపూర్): కంటి చూపుపై విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని ఆప్తాలమిక్ ఆఫీసర్ మోహన్ అన్నారు. గురువారం మండలంలోని ముత్రాజ్‌పల్లి, రాజిపేట పాఠశాలలో విద్యార్థులకు బీఆర్ఎస్‌కే ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో 5–10ఏళ్ల పిల్లలకు కంటి పరీక్షలు చేయిస్తుందని చెప్పారు. దీంతో ఆయా పాఠశాలలో 250 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఆరుగురికి దృష్టిలోపం ఉందని దీంతో విటమిన్- ఏ, ఇతర మందులు పంపిణీ చేశామన్నారు. త్వరలో వీరికి కంటి అద్దాలు అందజేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతంలో 8 శాతం, పట్టన ప్రాంతంలో 25శాతం పిల్లల్లో దృష్టిలోపం ఉందన్నారు. టీవీ, మొబైల్‌ఫోన్ వాడకానికి విద్యార్థులు, పిల్లలు దూరంగా ఉండాలని తెలిపారు. మెల్లెకన్ను, ఇతర కంటికి సంబంధించి వ్యాధులు ఉన్నట్లయితే హైదరాబాద్ సరోజనీదేవి ఆస్పత్రికి రెఫర్ చేస్తామన్నారు. కంటిచూపుపై నిర్లక్ష్యం చేయొద్దని జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఆహారంలో కోడిగుడ్లు, పాలు, ఆకుకూరలు ఎక్కువగా తినాలని చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే డాక్టర్ పద్మ, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, ఏఎన్ఎం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



రాజిపేటలో కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఓటర్ల సర్వే పకడ్బందీగా చేయాలి



రామాయంపేట(మెదక్): మాట్లాడుతున్న తహసీల్దార్ రజనికుమార్



చిన్నశంకరంపేట(మెదక్): మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్

తహసీల్దార్ రజనికుమారి

రామాయంపేట(మెదక్): కొత్త ఓటర్ల నమోదు, దివ్యాంగులైన ఓటర్లకు ఇంటివద్దే ఓటు హక్కు కల్పించే విషయమై పకడ్బందీగా సర్వే నిర్వహించాలని తహసీల్దార్ రజనికుమారి సూచించారు. రామాయంపేట, నార్సింగి, నిజాంపేట మండలాలకు చెందిన బూత్ లెవల్ అధికారులకు గురువారం రామాయంపేటలోని వివేకానంద విద్యాలయంలో నిర్వహించిన శిక్షణా సదస్సులో ఆమె హాజరై, మాట్లాడారు. ఈనెల 23 నుంచి ప్రత్యేక యాప్ సహాయంతో ఇంటింటి సర్వే నిర్వహించి అందులో ఎంట్రీ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దివ్యాంగులైన ఓటర్లు ఇంటివద్దే ఓటు వేసేలా సర్వే నిర్వహించి పూర్తి వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఓటర్ లిస్టులో ఫొటోలు, పేర్లు తప్పుగా నమోదైతే కరెక్షన్ చేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో నిజాంపేట, నార్సింగి తహసీల్దార్లు సురేశ్, కరీముల్లా, మాస్టర్ ఆఫ్ ట్రెయినర్స్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా సరిచేయాలి

చిన్నశంకరంపేట(మెదక్): ఓటరు జాబితాలో తప్పొప్పులను సరిచేసేందుకు ఇంటింటి సర్వే నిర్వహించాలని తహసీల్దార్ శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాయలంలో బీఎల్‌ఓల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఎల్‌ఓలు అప్రమత్తంగా వ్యవహరించి ఎలాంటి తప్పులు లేకుండా ఓటరు జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. ఆర్ఐ చంద్రశేఖర్ ఉన్నారు.

తండాలో నీటి ఎద్దడిని నివారించండి



ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న తండావాసులు, బీఆర్ఎస్ నాయకులు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని సంగాయిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని గిరిజన తండాలో తాగునీటి ఎద్దడిని నివారించాలని తండావాసులు, బీఆర్ఎస్ నాయకులు ఎంపీడీఓ కృష్ణవేణికి వినతిపత్రం సమర్పించారు. గురువారం ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ.. రెండు నెలల నుంచి భగీరథ నీరు సరఫరా కావడం లేదని, దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. మిషన్ భగీరథ పైప్‌లైన్ ఇబ్బందుల కారణంగా తండాలోని రక్షిత మంచినీటి ట్యాంకు నీరు అందడం లేదన్నారు. తండాలో ఇప్పటికే రెండు బోర్లను అద్దెకు తీసుకొని నీటి సమస్యను పరిష్కరించేలా గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేస్తుందన్నారు. నీటి ఎద్దడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గౌరీశంకర్‌గుప్తా, యువత అధ్యక్షుడు సంతోష్ రావు, శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు ప్రభాకర్, తండావాసులు పాల్గొన్నారు.

పట్టాల కోసం పాదయాత్ర

చేగుంట(తూప్రాన్): ఏళ్ల తరబడి కాస్తులో ఉన్న భూములకు పాట్టాలు ఇవ్వాలని చిట్టోజిపల్లి గ్రామానికి చెందిన రైతులు తూప్రాన్ వరకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం మాట్లాడుతూ... చిట్టోజిపల్లి గ్రామంలోని 266/1 సర్వేనంబర్‌లోని భూదాన్ బోర్డు భూమిని రెవెన్యూ పరిధిలోకి తీసుకొని రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు ఏళ్ల తరబడి పట్టాల కోసం పోరాటం చేస్తున్నా.. అధికారులు స్పందించకపోవడంతో చేగుంట నుంచి తూప్రాన్ ఆర్డీఓ కార్యాలయం వరకు రైతులు 15 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు ఈదరాజు, నర్సింలు, భూషణం, సత్తయ్య, శ్రీను, పరశురాములు, ఎల్లం, రైతులు పాల్గొన్నారు.



చేగుంట నుంచి తూప్రాన్ వరకు పాదయాత్రగా తరలి వెళ్తున్న చిట్టోజిపల్లి రైతులు

మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న రాధాకిషన్

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని నందిగామ గ్రామంలో మండల స్థాయి క్రీడా పోటీలను జిల్లా విద్యాధికారి డా. రాధాకిషన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. గురువారం నందిగామ గ్రామంలోని గుడ్ షెఫర్డ్ పాఠశాలలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలపై విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు ఇవ్వడం వలన ఉన్నత చదువులకు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీలకంఠం, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

మెదక్ కలెక్టరేట్: కలకత్తాలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట నిరసన తెలిపారు. అలాగే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద విద్యార్థిని ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ బాధ్యులు కార్తీక్, శివ నిరంజన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు